



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 214

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

మంగళవారం 2 జనవరి 2024






నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి నివాసంలో సీఎం వైయస్.జగన్‌తో కేక్ కట్ చేయించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి. ముఖ్యమంత్రి నివాసంలో సీఎం వైయస్.జగన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ కే వీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు.

–తాడేపల్లి,కలంకౌంటర్ :

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన మాజీ మంత్రి షబ్బీర్ అలీ



**హైదరాబాద్,కలంకౌంటర్ :** మాజీ మంత్రి షబ్బీర్ అలీ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం 2024 మనందరికీ ఆనందం, మంచి ఆరోగ్యం, సామరస్యం, విజయాన్ని తీసుకు రావాలన్నారు. 2024లో ప్రజలు సామాజిక–ఆర్థిక శ్రేయస్సును కాంక్షిస్తూ, ప్రజల శ్రేయస్సును మరింత మెరుగుపరిచేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మీ ముఖాల్లో సంతోషాన్ని చూడడమే మాకు ముఖ్యం. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం నూతన సంవత్సరంలో ప్రజల సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందన్నారు.



# లంకిశెట్టి బాలాజీ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు







**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం కోసం జనసేన నాయకుడు, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ నివాసానికి పార్టీ కార్యకర్తలు, పలువురు పౌరులు పెద్ద సంఖ్యలో వచ్చారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తి కి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరుణాసారిక ని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# చంద్రబాబు నాయుడు కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



**హైదరాబాద్, కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, చంద్రబాబు నాయుడు ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడుకి లక్ష ఓట్ల మెజార్టీ తెప్పించడమే తన లక్ష్యం అని అన్నారు. గత మూడు రోజులుగా కుప్పం నియోజకవర్గ చంద్రబాబు నాయుడు పర్యటన పార్టీ క్యాడర్లో నూతనోత్సాహాన్ని నింపిందని శ్రీకాంత్ అన్నారు. రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని ఎమ్మెల్సీ శ్రీకాంత్ ధీమా వ్యక్తం చేశారు.





శాసనసభ్యులు కోన రఘుపతి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తూనుగుంట్ల శ్రీనివాసరావు..

–బాపట్ల, కలంకౌంటర్ :

# దుర్గా దేవిని దర్శించుకున్న వెలంపల్లి



**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కు శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస రావు అమ్మవారి దర్శనం కోసం రాగా ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీఅమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనము చేయగా ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు అమ్మవారి శేషవస్త్రము, ప్రసాదములు, చిత్రపటం అందచేశారు.


# యోగేశ్వర్ దేవి దయాళ్ మహా మందిరంలో 'అష్టోత్తర హెూమం' ప్రారంభం

- మందిర్ గురు జీ అమిత్ దేవ్ జీ దక్షిణాది రాష్ట్ర ప్రధాన కార్యాలయం నున్నలో ఉచిత యోగా, జ్యోతిష్య సేవలను ప్రారంభించారు
- ప్రతిరోజు 'బంగారు శివలింగం'కి ప్రత్యేక పూజలు చేసేందుకు భక్తులను అనుమతిస్తారు



**విజయవాడ రూరల్,కలంకౌంటర్ :** దక్షిణ భారత పర్యటనలో భాగంగా, యోగా అభ్యాస్ ఆశ్రమ ట్రస్ట్ గురు జీ అమిత్ దేవ్ జీ విజయవాడ రూరల్ మండలం నున్నలోని దక్షిణాది రాష్ట్రాల ప్రధాన కార్యాలయం యోగేశ్వర్ దేవి దయాళ్ మహా మందిరం, దేవి దయాళ్ జ్యోతిర్లింగ్ దేవస్థానంలో అష్టోత్తర హెూమం నిర్వహించడంతో పాటు ఉచిత యోగా మరియు జ్యోతిష్య సేవలను ప్రారంభించారు. ఈ ఆలయం గొప్పతనం ఏమిటంటే, ఇక్కడ బంగారు శివలింగం (కలశం) ఉంది. అమిత్ దేవ్ జీచే ప్రతిరోజూ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేయడంతోపాటు భక్తులను కూడా స్వయంగా అభిషేకం చేసేందుకు అనుమతిస్తారు. ఇందుకోసం ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో భక్తులు యోగీశ్వర్ దేవి దయాళ్ దేవస్థానానికి వస్తారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ట్రస్ట్ గురు జీ అమిత్ దేవ్ జీ సమాజహితం కోసం ప్రత్యేక అష్టోత్తర హెూమం నిర్వహించారు. ఈ హెూమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. ముందుగా రామ్‌లాల్‌జీ, ముల్కరాజ్ భగవాన్, యోగేశ్వర్ దేవి దయాళ్ మహాదేవ్, స్వామి సురేంద్ర దేవ్‌జీ మహారాజ్‌లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం గురు జీ అమిత్‌దేవ్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 14వ తేదీ వసంత పంచమి వరకు యోగా, జ్యోతిష్య ఉచిత సేవలు, అష్టోత్తర హెూమం కొనసాగుతుందని, అలాగే సమాజహితం కోసం ఈ సేవలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య దృక్పథానికి ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ఫిబ్రవరి 14న గ్రామంలో 'శోభాయాత్ర' నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం వెండి పళ్లలో 'రామజన్మభూమి' అక్షింతలు వేసి భక్తులు పాల్గొన్నారు. ఆ తర్వాత అమిత్ దేవ్ జీ ఈ అక్షింతలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నున్న మాజీ సర్పంచ్ యార్కారెడ్డి శివ కుమార్, యోగాచార్యులు పోలారెడ్డి నాగిరెడ్డి, గుంటక భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# కలంకౌంటర్ తెలుగు దినపత్రిక ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన పలువురు ప్రముఖులు.















బాపట్ల, **కలంకౌంటర్ :** సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా కలంకౌంటర్ తెలుగు దినపత్రిక ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి దంపతులు మరియు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, ఆర్డీవో రవీందర్. పట్టణ సీఐ శ్రీనివాసులు, ప్రముఖ బిల్డర్ గంటా నవీన్, చలపతి డెంటల్ క్లినిక్ డాక్టర్ నారాయణరావు, పలువురు ప్రముఖులు కలం కౌంటర్ యాజమాన్యానికి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు







సిఎం జగన్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జోగి రమేష్, ఎం ఎల్ ఏ లు వెలంపల్లి శ్రీనివాసరావు,మల్లాది విష్ణు, దేవినేని అవినాష్

–అమరావతి, కలంకౌంటర్ :

# రజని కార్యాలయంపై దాడి ఘటనలో 50 మంది అరెస్ట్



**గుంటూరు,కలంకౌంటర్ :** మంత్రి విడదల రజని కార్యాలయంపై దాడి ఘటనలో 50 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణ కొనసాగుతోంది. అసలేం జరిగిందంటే అర్ధరాత్రి మంత్రి విడదల రజవీ ఆఫీస్ ఎదుట అలజడి చోటు చేసుకుంది. మంత్రి రజిని కార్యాలయంపై దాడికి ప్రయత్నం జరిగింది. న్యూ ఇయర్ సందర్భంగా మంత్రి కార్యాలయం వద్ద టిడిపి శ్రేణులు హడావుడి చేశాయి. నడిరోడ్డుపై వైసీపీ జెండాలను టీడీపీ శ్రేణులు తగలబెట్టాయి. ఈ తరుణంలో కాస్త ఉద్రిక్తత చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు రజనీ ఆఫీసు వద్దకు చేరుకుని టీడీపీ కార్యకర్తలను చెదరగొట్టేందుకు యత్నించారు.

# విన్నకోట సురేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు...అఖండ ఫౌండేషన్ సభ్యులు







**బాపట్ల, కలంకౌంటర్ :** ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆదర్శనీయులు ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చే దానవీరుడు కష్టంలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు, ఎందరికో విద్యాప్రదాత కష్టంలో ఉన్న వారి కోసం అఖండ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఎందరికో సాయం చేస్తున్న మహనీయులు విన్నకోట సురేష్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఫౌండేషన్ సభ్యులు.. అలాగే ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతి బాపట్ల డిఎస్పి టి వెంకటేశులను ఫౌండేషన్ సభ్యులందరూ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ మాట్లాడుతూబి ఈ నూతన సంవత్సరం ప్రజలకు నూతనోత్సాహం, నూతనోత్తేజం, నూతన ఆలోచనలతో దేదీప్యమానంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని విన్నకోట సురేష్ అన్నారు. ఈ కొత్త సంవత్సరం ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు జివిల్ మోహన్ గౌడ్, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, చేజర్ల సతీష్, గొర్ల ఆంజనేయులు, రాజోలు రాము, పంచాగ్నుల రామకృష్ణ, పులిగడ్డ శ్యాం ప్రసాద్, కురువ వీరేష్, సిరిగిరి రామాంజనేయ కుమార్, ఉప్పలదిన్నె గోపి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ని బాపట్ల కలంకౌంటర్ తెలుగు దినపత్రిక ఇన్చార్జి యెండూరి రమేష్ కుమార్ కలంకౌంటర్ తెలుగు దినపత్రిక ప్రత్యేక సంచికను వారి చేత ఆవిష్కరించి వారికి పుష్పగుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయంలో డి.ఎస్.పి వెంకటేశులు నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి వారి సిబ్బందికి మరియు పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు..

–బాపట్ల,కలంకౌంటర్ :

# హోం మంత్రి కి శుభాకాంక్షలు వెల్లువ







**కొవ్వూరు,కలంకౌంటర్ :** రాష్ట్ర హోం శాఖా మంత్రి తానేటి వనిత కు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పౌరులు పెద్ద సంఖ్యలో వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మహబూబ్ బాషాని సత్కరించిన ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ సభ్యులు



**కందుకూరు,కలంకౌంటర్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు మైనారిటీ సోదరుడు షేక్ మహబూబ్ బాషా ని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా యువజన విభాగ కమిటీ లో డిస్టిక్ సెక్రటరీగా గా నియమించిన సందర్భంగా సోమవారం ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించడం జరిగింది ఫౌండేషన్ సెక్రటరీ షంషీర్ మాట్లాడుతూ మహబూబ్బాషా భవిష్యత్తులో ఇంకా అత్యున్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ప్రెసిడెంట్ సాజిద్, ట్రెజరర్ హాఫీజ్, ఇంచార్జ్ ఆయుబ్ ఖాన్, ఆషిక్, రసూల్, వహబ్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేకు కోసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంటూరి నాగేశ్వరరావుకు నియోజకవర్గంలోని కందుకూరు, వివి పాలెం, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు మండల నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇంటూరి నాగేశ్వరరావు మాజీ శాసనసభ్యులు దివి శివరామ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నార్ని రోశయ్య, బెజవాడ ప్రసాద్, చిలకపాటి మధు,మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి సుధాకర్ తదితరు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి నూతనోత్తేజంతో పనిచేద్దాం- జిల్లా పంచాయతీ అధికారి జి వి నారాయణ రెడ్డి



**ఒంగోలు, కలంకౌంటర్ :** కొత్త సంవత్సరంలో జిల్లా అభివృద్ధికి నూతనోత్తేజంతో పనిచేద్దామని డి. ఎల్.పి.ఓ లకు, ఏం పి డి ఓ లకు, విస్తరణ అధికారులకు మరియు పంచాయతీ సెక్రటరీ లకు జిల్లా పంచాయతీ అధికారి జి వి నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ని మర్యాదపూర్వకముగా కలిసి బొకేను అందజేసి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. డి.పి.ఓ నారాయణరెడ్డి మాట్లాడుతూ మరింత బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యసాధనకు పాటుపడాలని పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయం లో న్యూయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి డివిజనల్ పంచాయతీ అధికారులు, ఏం.పి.డి.ఓ లు, విస్తరణ అధికారు లు, పంచాయతీ సెక్రటరీ లు, సచివాలయ సిబ్బంది మరియు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు డి.పి.ఓ కి పూలబోకేలను అందించి న్యూయర్ శుభాకాంక్షలు తెలిపారు.





సామాస్ షోరూమ్ లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సిబ్బంది తో కలిసి భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సామా శ్యామ్, యండూరి సురేష్, అన్నం అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

–మచిలీపట్నం,కలంకౌంటర్ :

# పేర్ని నాని నివాసంలో నూతన సంవత్సర వేడుకలు

























**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం కోసం ఎం ఎల్ ఏ పేర్ని నాని నివాసానికి అధికారులు, పార్టీ నాయకులు, శ్రేణులు భారీ గా తరలి వచ్చారు. రామానాయుడు పేట ప్రాంతం జన సందోహంతో కిక్కిరిసింది.

## రాష్ట్ర శాసన మండలిలో నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్ చేసిన కౌన్సిల్ ఛైర్మన్ కె.మోషేన్ రాజు



**అమరావతి,కలంకౌంటర్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం వెలగపూడి రాష్ట్ర అసెంబ్లీ భవనంలో రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్ రాజు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా అధికారులు,సిబ్బంది చైర్మన్ కు పుష్ప గుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ రామాచార్యులు,డిప్యూటీ సెక్రెటరీ విజయరామారావు తదితర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కుమారుడు రాజారెడ్డి వివాహంపై షర్మిల ట్వీట్



**హైదరాబాద్,కలంకౌంటర్ :** ఫిబ్రవరి 17న తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహం జరగనున్నట్లు వైతెపా



అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వెల్లడించారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. అట్లూరి ప్రియాతో రాజారెడ్డికి వివాహం జరగనున్నట్లు తెలిపారు."అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. నా కుమారుడు రాజారెడ్డికి అట్లూరి ప్రియాతో జనవరి 18న నిశ్చితార్థ వేడుక నిర్వహించనున్నాం. ఫిబ్రవరి 17న వివాహం జరగనున్న సంగతి మీతో పంచుకోవడం ఆనందంగా ఉంది. మంగళవారం మేము కుటుంబ సమేతంగా కాబోయే వధూవరులతో కలిసి ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్‌ని సందర్శిస్తాం. తొలి ఆహ్వాన పత్రికను అక్కడ ఉంచి నాన్న ఆశీస్సులు తీసుకుంటాం" అని షర్మిల పేర్కొన్నారు.

# ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన ప్రముఖులు



**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** కలం కౌంటర్ దినపత్రిక నూతన సంవత్సర ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన నగర ప్రముఖులు







మాజీ చైర్మన్ మోట మర్రి బాబా ప్రసాద్ నివాసానికి పెద్ద సంఖ్యలో వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

-మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :

# 2024లో ప్రపంచవ్యాప్తంగా భారత్ కీలకపాత్ర

- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**తిరుమల,కలంకౌంటర్ :** భారతదేశానికి 2024 కీలకమైన ఏడాదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. నూతన సంవత్సరం సందర్భంగా తిరుమల శ్రీవారిని ఆయన సతీసమేతంగా దర్శించుకున్నారు. టీటీడీ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ద్వారా దర్శన అనంతరం ఆలయం వెలుపల కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 2024లో ప్రపంచవ్యాప్తంగా భారత్ కీలక పాత్ర పోషించనుందన్నారు. ఇజ్రాయెల్–గాజా, రష్యా–ఉక్రెయిన్ వంటి ప్రపంచ దేశాల సమస్యలు ఈ ఏడాదిలో పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. అందులో భారత్ కీలక పాత్ర షోషించనుందని చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం ఈ ఏడాదిలోనే జరగనుందని చెప్పారు.



# ఆఫీసుపై దాడి వెనుక ఎవరున్నా విడిచిపెట్టేది లేదు : మంత్రి విడదల రజిని

**గుంటూరు,కలంకౌంటర్ :** గుంటూరు వెస్ట్ నియోజకవర్గంలో మంత్రి విడదల రజిని కార్యాలయంపై టీడీపీ, జనసేన కార్యకర్తలు దాడులు చేశారు. కొత్తగా నిర్మించిన ఆఫీసుపై రాళ్ల దాడికి తెగబడ్డారు. ఫ్లెక్సీలను చించేసి, అద్దాలు ధ్వంసం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి విడదల రజిని సోమవారం ఉదయం పార్టీ ఆఫీసు వద్దకు చేరుకుని పరిశీలి ంచారు. ఈ సందర్భంగా మంత్రి రజిని మీడియాతో మాట్లాడుతూ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. బీసీ మహిళనైన నన్ను దాడులతో భయపెట్టలేరు. ఇది పక్కా ప్లాన్‌తో జరిగిన దాడి. రాళ్లు తీసుకువచ్చి దాడికి పాల్పడ్డారు. ఈ దాడి వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదు. అధికార దాహంతోనే ఈ దాడికి పాల్పడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఇదంతా చేస్తున్నారు. పోలీసులు కొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఇటువంటి వ్యక్తులు అధికారంలోకి వస్తే ఎటువంటి పరిస్థితులు ఉంటాయో అర్థం చేసుకోండి. ప్రజలకు సేవ చేయడానికి వచ్చాను. ప్రజలు మద్దతు ఉన్నంత వరకూ ఎదుర్కొంటాం. ఈ ఘటన వెనుక ఉన్న వారికీ గుణపాఠం చెబుతాం. చంద్రబాబు, నారా లోకేష్‌కు బీసీలపై కపట ప్రేమ. బీసీ మహిళా మంత్రిగా ఉన్న నా కార్యాలయంపైనే దాడి చేశారు. బీసీలంటే ఎంత చిన్న చూపో అర్థం అవుతుంది. పక్కా ప్రణాళికతో ఇలా దాడి చేశారు. లాఠీఛార్జ్ చేసినప్పటికి దాడి కొనసాగించారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ



కార్యాలయాన్ని ప్రారంభించు?కోవడాన్ని ఎల్లో బ్యాచ్ జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఒకవైపు జయహో బీసీ అంటారు. మరొకవైపు బీసీ మంత్రుల ఆఫీసులపై రాళ్లు రువ్వుతారు. గుంటూరులో ఆఫీసులపైన దాడి చేసే సంస్కృతి ఇప్పటి వరకు లేదు. తాము అధికారంలోకి వస్తే ఎటువంటి పరిస్థితులుంటాయో రాత్రి ఘటనతోనే ప్రజలకు చెప్పారు. బీసీ మహిళ పోటీ చేయకపోవడాన్ని తట్టుకోలేకపోతున్నారు. పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

# కలంకౌంటర్ దినపత్రిక అధినేతకు ఆత్మీయ అభినందనలు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కలంకౌంటర్ దినపత్రిక అధినేత రవికుమార్ కు ఉమ్మడి కృష్ణా జిల్లా టాక్స్ కన్సల్టెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉడత్తు శ్రీనివాసరావు, వాసవి క్లబ్ ప్రతినిధులు ఎండూరి సురేష్, అన్నం అశోక్ కుమార్, ఫోటోగ్రాఫర్ కోకా మహేష్ తదితరులు నూతన సంవత్సరం సందర్భంగా ఆత్మీయ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# దేవకి కి నూతన శుభాకాంక్షలు వెల్లువ





**కనిగిరి,కలంకౌంటర్ :** వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కనిగిరి తన నివాసంలో ఉదయం నుంచి వందలాదిమంది శుభాకాంక్షలు తెలపడంతో దేవకి నివాసం దేవికి అభిమానులతో కిక్కిరిసింది. కనిగిరిలో చాంబర్ ఆఫ్ కామర్స్, వస్త్ర అసోసియేషన్, కిరాణా అసోసియేషన్, వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం వారు, ఇతర వ్యాపారస్తులు, పామూరు నుంచి ఆర్యవైశ్యులు, మార్కాపురం, పొదిలి, వినుకొండ, కందుకూరు ప్రాంతాల నుండి ఆర్య వైశ్యులు, వాసవి సత్ర సముదాయాల కార్యవర్గ సిబ్బంది, కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా దేవకిని ఘనంగా సన్మానిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన మీద అభిమానంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి శ్రీ వాసవి మాత ఆశీస్సులు ఉంటాయని, ధన్యవాదాలు తెలిపారు.



Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com